మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# మార్కండేయ నిండగా.. రైతన్నకు పండగ

- ◆ బీడు భూములను ముద్దాడనున్న కృష్ణా జలాలు
- ◆ సాగులోకి రానున్న దాదాపు 8 వేల ఎకరాల ఆయకట్టు
- ◆ నేడు ప్రారంభించనున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార



పూర్తయిన మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:** సాగునీటి కోసం ఎదురుచూసిన ఆ గ్రామాల అన్నదాతల ఆశలు ఫలించాయి. బీడువారిన పొలాలను చూస్తూ, వలసపోయిన వారి బతుకుల్లో కొత్త ఆశలు చిగురించనున్నాయి. మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభంతో అన్నదాతల ఆశలకు జీవం పోయనుంది. పెండింగ్ ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో మార్కండేయ ఎత్తిపోతల పథకం సాగునీటి ప్రాజెక్టుగా చేరనుంది. 2022లో టిఆర్ఎస్ ప్రభుత్వం మార్కండేయ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రత్యేక చొరవచూపి ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా కృషి చేశారు.

**మార్కండేయతో రైతుల ఆశలకు జీవం...**

దాదాపు 76కోట్లతో,6వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకుఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు.కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుంచి అర టీఎంసీ నీటితో మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి పూర్తిచేశారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. ఎంజిఎల్ఐ కాల్వకు ఎత్తు ప్రాంతంలో ఉన్న పొలాలకు పక్కనే కృష్ణమ్మ పారుతున్నా పంటలకు సాగునీరు



మార్కండేయ లెఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కూచుకుల్ల

అందక రైతులు చాలా ఇబ్బందులు పడేవారు. దీంతో సాగుకు నోచుకోని భూములన్నీ బీళ్లుగా మారాయి. కేవలం వర్షాధార పంటలను మాత్రమే పండించేవారు. మిగిలిన గ్రామాలు, తండాలకు చెందిన పొలాలకు నీరు అందించాలనే ఉద్దేశంతో మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు శ్రీకారం చుట్టారు.మొదట 130 ఎకరాల్లో ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉండగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏడెకరాల నష్టంతోనే పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. బిజినేపల్లి మండలంలోని శాయిన్‌పల్లి శివారులోని కేఎల్ఐ కాల్వ 22.7 కిలోమీటర్ల వద్ద మోటర్లను ఏర్పాటు చేసి లిఫ్ట్ ద్వారా కీమ్యాతండా సమీపంలోని సింహారెడ్డి కుంటను అర టీఎంసీ నీటితో నింపేలా రిజర్వాయర్‌ను నిర్మించారు.ఈ రిజర్వాయర్‌ను కృష్ణమ్మ నీటితో నింపి శాయిన్‌పల్లి, పోలేపల్లి కుడి, ఎడమ కాల్వల ద్వారా పొలాలకు సాగునీటిని అందించనున్నారు.రిజర్వాయర్‌కు సంబంధించి మూడు కిలోమీటర్ల మేర పైపులైన్, రెండు కిలోమీటర్ల మేర ఓపెన్ కెనాల్ పనులు పూర్తి కాగా ఇప్పటికే రెండుసార్లు ట్రయల్ రన్ పూర్తి చేశారు. ప్రాజెక్టు పనులు పూర్తవడంతో చుట్టు పక్కల గ్రామాలు,తండాలు సాగునీటితో సస్యశ్యామలం కానున్నాయి. ఎన్నో ఏండ్లుగా సాగునీటి కోసం ఎదురుచూసిన రైతుల కల నెరవేరనుంది. బీడు భూములు కృష్ణా జలాలతో తడవడం ద్వారా వలసలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

**సాగునీరు అందే గ్రామాలు ఇవే...**

ఈ రిజర్వాయర్ పనులు పూర్తయితే నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని శాయిన్‌పల్లి, గంగారం, లట్టుపల్లి, మమ్మాయిపల్లి, పోలేపల్లి గ్రామాలతోపాటు వసురాం తండా, పెద్దతండా, కేతరిబండ తండా, కీమ్యా తండా, పెద్ద హేమ్లాతండా, ఎర్రకుంట తండా, అలుగుతండా, బద్యానాయక్ తండా, ఇప్పలతండా, రావులచెరువుతండా, బొడుసు గడ్డ తండా, చిన్నపీర్ తండా -మిగతా4లో..

# జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

- ▶▶ సంక్రాంతి పండుగకు హైదరాబాదు నుండి ఆంధ్రాకు వెళ్తున్న వాహనదారులు
- ▶▶ పుల్లూరు టోల్ ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర నిలిచిపోతున్న వాహనాలు
- ▶▶ ఎర్రవల్లిలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ఎస్సై చర్యలు



పుల్లూరు టోల్ ప్లాజా వద్ద నిలిచిపోయిన కార్ల వాహనాల ట్రాఫిక్

**ఇటిక్యాల, జనవరి 11 ప్రభాతవార్త:** ఈనెల 13. 14. 15.వ తేదీ వరకుమకర సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షె టిలర్‌లు హైదరాబాదులో నివసిస్తుండగా రాయలసీమ.కోస్తాంధ్రకు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో పండుగకు హైదరాబాదు నుండి శుక్రవారం సాయంత్రం,శనివారం, ఆదివారం కూడా పెద్ద సంఖ్యలో కార్లలో హైదరాబాదు నుండి బయలుదేరి 44వ నెంబర్ జాతీయ రహదారి పై ఆంధ్రా వైపు వెళుతుండగాజిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో శనివారం ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులతో కలిసి హైదరాబాద్ నుండి ఆంధ్ర వైపు వెళుతున్న వాహనాలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఎర్రవల్లి చౌరస్తా నాలుగు ప్రధాన రోడ్లు ఉండటంతో జాతీయ రహదారిపై గద్వాల నుండి షేక్ పల్లె. కర్నూలు వైపు వెళ్తున్న రోడ్డు దాటే వాహనాలను నియంత్రించి అలాగే షేపల్లి నుండి గద్వాల వైపు వెళ్లే వాహనాలను సైతం కొంతసేపు ఆపి ఆంధ్రకు వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. అంత ేకాక ఉండవల్లి మండలం 44వ నంబర్ జాతీయ రహదారి పుల్లూరు స్టేజిలో గల టోల్ ప్లాజా వద్ద వాహనాలకు టోల్ వసూలు చేస్తుండడంతో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. అంతేకాక ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ తీసుకునే ప్రక్రియలో కూడా ఆలస్యం అవుతుందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. మరోవైపు సంక్రాంతి పండుగ నేపథ్యం.మరోవైపు పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు బస్సుల్లో వాహనాలలో సొంత గ్రామాలకు చేరుకుంటుండడంతో ఎర్రవల్లి చౌరస్తా, అల్లంపూర్ చౌరస్తా, గద్వాల వెళ్లే రహదారి సైతం వాహనాలతో ట్రాఫిక్ రద్దీగా ఉండిపోయింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పండుగకు వాహనాలలో వెళ్తున్న వాహనదారులు జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకొని డ్రైవింగ్ చేయాలని ఎస్సై వెంకటేష్ సూచించారు..



ఎర్రవల్లి చౌరస్తాలో ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న ఎస్సై వెంకటేష్

# గిరి ప్రదక్షణతో పులకరించిన కురుమతి గిరులు



గిరి ప్రదక్షిణకు పూజలు నిర్వహించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు

- హిందువులు సంఘటితంకై గిరి ప్రదక్షణ
- నలు దిశల శ్రీకురుమన్న క్షేత్రం ప్రాచుర్యం
- గిరి ప్రదక్షణలో పాల్గొన్న ఎమ్మెల్యేలు జిఎంఆర్,మేఘరెడ్డి

**చిన్నచింతకుంట, జనవరి 11 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీకురుమూర్తిస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం విశ్వహిందూ పరిషత్, ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకురుమూర్తిస్వామి గిరి ప్రదక్షణ ఆధ్యాత్మిక కార్యక్రమంతో శ్రీకురుమతి గిరులు భక్తుల గోవింద నామస్మరణతో పులకరించాయి. అంతకుముందు కొండ దిగువన జాతర మైదానంలో విహెచ్‌పి, ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణకై ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథులుగా దేవరకద్ర, వనపర్తి ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి, తూడి మేఘారెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న గిరి ప్రదక్షణతో శ్రీకురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రం రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతుందని వారు తెలిపారు. హిందువుల ఐక్యతకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి పౌర్ణమికి అరుణాచలంలో నిర్వహించేలాగా మన ప్రాంతంలో పల్లె ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో గిరిప్రదక్షణ నిర్వహించడం మంచి నిర్ణయం అన్నారు. ఈ గిరిప్రదక్షిణకు వందలాదిగా భక్తులు తరలిరావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించు కునేందుకు హిందువులు సంఘటితం కావాలని విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షులు మద్ది యాదిరెడ్డి తెలిపారు.ఆలయాల పరీక్ష పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యతని ఈ గిరిప్రదక్షణకు వందలాదిగా తరలివచ్చిన హిందూ బంధువులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మహిమాన్వితుడైన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో గిరి ప్రదక్షణ చేయడం వల్ల స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి లభిస్తాయని కొత్తకోట శివానంద స్వామి తెలిపారు. శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ప్రతి అమావాస్యకు గిరి ప్రదక్షణ కార్యక్రమం -మిగతా4లో..



గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

# ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలి

- నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండిజిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి జిల్లా అధికారులతో, నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చర్చించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా జిల్లాలో అమలు చేసే విధివిధానాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంసర్వే జిల్లాలో పూర్తి చేయడం జరిగిందని,అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలనిసూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు.గ్రామసభలు నిర్వహించి,తుది జాబితాఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని 2భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు.డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్,ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి,అర్హులైన వారిజాబితానును సిద్ధంచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, డిపిఓ రామ్మోహన్రావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో గోపాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ, రైతుభరోసా పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

**గద్వాల జనవరి 11 ప్రభాతవార్త:** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు.21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహశీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు.డిప్యూటీ తహశీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎ.ఓ. వీర భద్రప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, అన్ని మండలాల తహశీల్దార్లు,ఆర్.ఐ లు,మండల వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

- ◆ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- ◆ వడ్డెరలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి , ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి టౌన్ జనవరి 11 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వేరు వేరుగా పాల్గొన్నారు. వడ్డే ఓబన్నచిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వడ్డెర లకు ప్రభుత్వంఅండగా ఉంటుందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని, ఓబన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.

**వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం : రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**

మహనీయులు వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్ర ప్రాధాన్యతను తెలియజేశారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డేఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలోఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు. వడ్డెరల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ పుట్టపాకుల మహేష్, వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య, తహశీల్దార్ రమేష్ రెడ్డి, తిరుపతయ్య, వడ్డెర సంఘంనాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలి

- ◆ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం

**నారాయణపేట టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొత్త పథకాలకు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారందరిని ఎంపిక చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఈనెల 10న హైదరాబాద్ లోని సచివాలయంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమైన విషయం విదితమే. అయితే శుక్రవారం నాటి సీఎం సమావేశపు ఎజెండాతో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ కలెక్టర్ బెన్ శాలం జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీ ఓలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని,మీ పనితీరు ప్రభుత్వ పనితీరుకు కొలమానమని అన్నారు. ఈ నెల26 (గణతంత్ర దినోత్సవ)న ప్రభుత్వం పేదల కోసం కొన్ని ముఖ్యమైన పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నాలుగు పథకాల అమలుపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఒక్కో మండలానికి నలుగురు మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో రెవిన్యూ, ఏఈ ఓ, పంచాయతీ కార్యదర్శులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఈనెల 16 నుంచి 20 వ తేదీ వరకు ఆయా గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో నాలుగు పథకాల అమలుకు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారు చేయాలని ఆయన తెలిపారు. మండల స్థాయి అధికారులు ఏరోజుకారోజు తమ పరిధిలోని నాలుగైదు గ్రామాలలో సిబ్బంది చేస్తున్న క్షేత్రస్థాయి పరిశీలనను పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత ఈనెల 20 నుంచి 24 వ తేదీ వరకు ఆయా గ్రామాలు/ వార్డులలో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రకటించాలన్నారు. సభల సమన్వయం, నిర్వహణ కోసం ఒక మల్టీ డిస్ ప్లీనరీ బృందాన్ని క్లస్టర్ వారీగా నియమించాలన్నారు. గ్రామసభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు. గ్రామ సభలలో ఏమైనా అభ్యంతరాలు వస్తే స్వీకరించి, విచారణ అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఇదే సమయంలో అర్హులైన లబ్ధిదారుల డాటా ఎంట్రీ చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని ఆయన తెలిపారు. పై కొత్త పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల,ఆర్డీవో రామచంద్రనాయక్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డిపిఓ కృష్ణ, ఇతర జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఐదుగురిని సివిల్ ఇంజనీరింగ్ చదివిస్తా

- ● భవిష్యత్తు తరాలకు ఓబన్న వీరగాథను అందించాలి
- ● కుల వృత్తే కాదు కాంట్రాక్టర్లుగా ఎదగాలి
- ● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ● మహబూబ్‌నగర్ గ్రీన్ బెల్ట్‌లో ఓబన్న విగ్రహావిష్కరణ



ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11 ప్రభాతవార్త:** భవిష్యత్తు తరాలకు వడ్డే ఓబన్న వీరగాథ అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వడ్డెర ఓబన్న 218 వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్ బెల్ట్ లో వారి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ఆయన గుర్తు చేశారు. బహుజన యుద్ధ వీరుల సహాస గాథలను మనం స్మరించుకోవాలని వారు ప్రజలకోసం చేసిన త్యాగాలను సదా గుర్తుంచుకోవాలిఅని ఆయన చెప్పారు.వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్‌లో 5 మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.మహబూబ్‌నగర్ అభివృద్ధికి పునాది రాయి వేసిన వడ్డెర జాతి అభ్యున్నతికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.అన్ని వర్గాల ప్రజ లకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని చెప్పారు.మున్సిపాలిటీ -మిగతా4లో..

# ఇష్టపడి చదివితే విజయం మీదే

● మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి




**మక్తల్, జనవరి 11 ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి కాకుండా చదువుపై ఇష్టంతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకొని విజయం సాధించవచ్చని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి అన్నారు. బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మక్తల్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్‌లో పాఠశాలల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు విద్యారంగం అనేక కొత్త పుంతలు తొక్కిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకొని విద్యాభివృద్ధి సాధించాలన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు గానూ ప్రతినిత్యం పుస్తకాలతో స్నేహం చేయడం అవసరం అన్నారు. -మిగతా4లో..

## ఘనంగా వాసవీమాత పల్లకిసేవ

**దేవరకద్ర, జనవరి11 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాప రమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలోతీసుకొని దేవస్థానం చుట్టూప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగావాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.



అమ్మవారి పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేకఅభిషేక పూజ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి ప్రత్యేకపూజలు

◆ శనైశ్చరస్వామికి తిల,తైలాభిషేకాలు ◆ పరమశివునికి రుద్రాబిషేకలు, ప్రత్యేక అర్చనలు





**బిజినపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్‌లో శని త్రయోదశి సందర్భంగా శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర స్వామి దర్శించుకున్న , ఆరాధించిన, విశేష పూజలు చేసిన శనిగ్రహ దోష పరిహారం చెంది సత్ఫలితాలను భక్తులకు ప్రాప్తిస్తాఅని భక్తుల నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి పేద మంత్రోచ్చారణ మధ్య అష్టోత్తర నామాలతో భక్తులు పెద్ద సంఖ్యలో తిలతైల అభిషేక పూజలు నిర్వహించారు. ఈ మాసములో బ్రహ్మాసూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం ఏంతో పుణ్య ఫలితమని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి, జిల్లేడు ఆకులతోఈరోజు స్వామినిపూజించాలి అన్నారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించే ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, ఆలయ కమిటీసభ్యులు,వీరశేకర్, ప్రభాకర్,పుల్లయ్య, రాజేష్, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్‌రెడ్డి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శేఖ్ మొహియొద్దీన్ బాబా గంధోత్సవం

**దేవరకద్ర, జనవరి11 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ ఏరియా లోని హజ్రత్ శేఖ్ మొహి యొద్దీన్ బాబా ఉర్సు వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి సాహెబ్ గంధోత్స వాన్ని అంగరంగా వైభవంగా నిర్వమించారు. ప్రతి ఏడాది సాహెబ్ ఉర్సు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ సాహెబ్ 40వ ఉర్సు వేడు కలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాహెబ్ దర్గాలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గుసూలెషరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాహెబ్ దర్గాపై పూలఛాదర్‌లు కప్పి ప్రత్యేక ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. దర్గా సజ్జాదెనషీన్ మొహ్మద్ మక్తూమ్‌బాబా అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిం చారు. చాలామంది ఇదే విధంగా దర్గాపై పూలఛాదర్‌లు కప్పి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఫాతెహాలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాలనుండి భక్తులు, సాహెబ్ మురీద్‌లు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఉర్సులో భాగంగా ఖత్మేఖురాన్ తదతర కార్యక్ర మాలను నిర్వహించారు. ఉర్సు వేడుకల సందర్భంగా సాహెబ్ గందాన్ని రకరకాలపూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.



దర్గాలో ఫాతెహా ఇప్పిస్తున్న భక్తులు

## వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఆత్మకూరు జనవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులస్తులను అభివృద్ధి పరచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వడ్డెర కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం రోజు స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర కులస్తుడైన వడ్డే ఓబన్న జయంతి వేడుకలను పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వడ్డెర కుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంగ్లేయులపై అలుపెరుగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం సంక్రమించే కార్యక్రమంలో ప్రముఖ పాత్ర పోషించిన వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడు శాతం జనాభా కలిగిన వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి విద్యా వైద్య రంగాలలో రాజకీయంగా అవకాశాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకుముందుగా వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సంఘం నాయకులు వడ్డే నరసింహ, చిన్న రాములు, పెద్దరాములు, వడ్డేపరమేష్ తదితరులతో పాటుగాపలువురు కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

◆ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని జగదీశ్వరుడు

**కొల్లాపూర్, జనవరి 11 ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు గాంధీయ వాది భారత మాజీ ప్రధాని నీతి నిజాయితీకే వన్నెతెచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి 59వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కొల్లాపూర్ పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పూలమాలలు వేసి రంగినేని జగదీశ్వరుడు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ అభిమాన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరమైన జీవితం నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా పరిపాలన కొనసాగించారని, నేటి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం దుబారాను తగ్గించిఅధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ఆయన మాదిరిగా పరిపాలన కొనసాగించాలని సూచించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయ రాదని ఎల్లప్పుడూ చెబుతూ ఉండేవారని నేటి కేంద్ర ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాదనాన్ని విచ్చలవిడిగా వినియోగించి ప్రజలకు అప్పులు మిగిల్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగినేని జగదీశ్వర్ నిరుపేదలకు దుస్తులు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మధుసూదన్, రాముయాదవ్, వెంకటస్వామి, శ్రీను, జుబేర్‌ఖాన్, రజకస్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



పండ్లు పంపించేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభతవార్త:** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఎస్సీ గుంపాల దశరథం అనారోగ్య కారణంగా మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేష్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అయిదు వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉండి చేదోడుగా నిలుస్తామని భరోసా కల్పించారు వారి వెంబడి ఎంపీటీసీ బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ పరశురాములు, మంగి బాలయ్య, మంగి పెద్ద నరసింహ, మంగి కృపయ్య, మంగి మురళి, గుంపాల రాములు, గుంపాల కృష్ణయ్య, ములగర పరశురాములు, బొడ్డు అర్జున్ తదితరులు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

# క్రీడలతో మానసిక వికాసం

◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 11 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా మైదానంలో జరుగుతున్న 68 వ ఎస్జిఎఫ్ఐ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ రెండో రోజు ఆటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు. జాతీయ స్థాయిలో హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మహబూబ్‌నగర్ వేదిక కావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. క్రీడాకారులకు కావాల్సి న అత్యవసర అవసరాలను, ఏర్పాట్లు ఏవైనా ఉంటే వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను మరియు నిర్వాహకులకు ఆదేశించారు. క్రీడాకారులతో మాట్లాడి ఏర్పాట్లపైన ఆరా తీశారు. క్రీడాకారులందరిని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సామ్యూల్ దాసరి, ప్రవీణ్ కుమార్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రజినీకాంత్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్. మహ్మద్ జియోద్దిన్, డాక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నుంచి తీసేయలేరు..

ఓబన్న విగ్రహావిష్కరణ ఫ్లెక్సీలో తన ఫోటో తీసేయడంపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి11 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటి చెప్పాలని కోరారు. సమాజ హితం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణలో మాజీ మంత్రి పాల్గొని మాట్లాడారు. వడ్డెర సంఘ సంక్షేమ భవనానికి స్థలంతో పాటు భావన నిర్మాణానికి అవసరం అయిన నిధులు తన హయాంలో ఇవ్వడం జరిగిందని అన్నారు. విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో తన ఫోటో తో ఉన్న బ్యానర్ లను చించి వేశారు. కానీ ప్రజల గుండెల నుంచి తీసివేయలేరని అన్నారు. బ్యానర్‌లు చించి పైశాశిక ఆనందం పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులూ నర్సింహా, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

# వడ్డే ఓబన్న జీవితం అందరికి ఆదర్శం

◆ అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

**గద్వాల ప్రతినిధి జనవరి11 ప్రభాతవార్త:** వడ్డే ఓబన్న జీవితం, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్‌మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్స వాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటీష్ పాలకుల వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదని, ఆయన యొక్క ధైర్యం, నిస్వార్థత, దేశభక్తి నేటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వడ్డే ఓబన్న వంటి మహానుభావుల త్యాగాలను గుర్తించి, మనం కూడా తమ మార్గంలో నడిచి, సమాజానికి, దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఏఓ వీరభద్రప్ప, బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వడ్డే ఓబన్నకు నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, అధికారులు

## తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం సద్వినియోగం చేసుకోండి

● అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

**గద్వాల జనవరి 11 ప్రభాతవార్త:** తెలంగాణ చేనేత అభయహస్త పథకం"ను ప్రభుత్వం ప్రకటించందని, ఈ పథకాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకములో భాగముగా చేనేత కార్మికుల సంక్షేమము, అభివృద్ధి కొరకు పథకములను అమలుచేయ బోతున్నారని తెలిపారు. తెలంగాణ నేతన్న పొదుపు, పొదుపు నిధి, తెలంగాణ నేతన్న భద్రత, నేతన్నభీమా, తెలంగాణ నేతన్నకు భరోసా, మూడు పథకములను అమలుచేయుటకుగాను తెలంగాణ ప్రభుత్వం రూ.168.00కోట్లు మంజూరుచేయుటకు ఆమోదము తెలిపింద న్నారు. తెలంగాణ నేతన్న పొదుపు నిధి, చేనేత, మర మగ్గముల కార్మికులకు పొదుపు అలవాటును ప్రోత్సహించడం, సామాజిక భద్రత కల్పించడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ పథకము క్రింద నమోదు చేసుకున్న చేనేత కార్మికులు తమ వాటాగా 8 పొదుపు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం16, ప్రభుత్వ వాటా మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకము క్రింద నమోదు చేసుకున్న మర మగ్గ చేనేత కార్మికులు తమ వాటాగా 8,పొదుపు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 8ప్రభుత్వ వాటామంజూరు చేస్తుందన్నారు. 2024-25 సం.గాను నేతన్న పొదుపుపథకము అమలు చేయుటకుగాను ప్రభుత్వం రూ.115.00 కోట్లు బడ్జెట్ కేటాయించడమైనదన్నారు. తెలంగాణ నేతన్న భద్రత,నేతన్న భీమా చేనేత, మర మగ్గములు అనుబంధ కార్మికులకు జీవిత భీమాను కల్పించడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ పథకము క్రింద 18 నుండి 59సంల వరకు ఎల్ఐసీ అఫ్ ఇండియా ద్వారా 59 సం.లు పై బడిన వారికి టెస్కో హైదరాబాద్ ద్వారాఅమలుచేయబడుతుందన్నారు. నమోదు చేసుకున్న నేతకార్మికులు,అనుబంద కార్మికులు ఏకారణంతోనైనా మరణించిన ఆ కుటుంబంయొక్క నామినీకి రూ.5.00 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించబడుతుందన్నారు. 2024-25గాను నేతన్న భద్రత అమలు చేయుటకుగానురూ.9.00 కోట్లు బడ్జెట్ కేటాయించడమైనదన్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి

● మూడవ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ విక్రమ్

**నవాబుపేట, జనవరి 11 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని నవాబుపేట ఎస్సై విక్రమ్ తెలిపారు. మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో జరుగుతున్న కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్ షిప్ మూడవరోజు ఆటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన క్రీడాకారులకు టాస్ వేసి కాసేపు బ్యాట్ చేతబట్టి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుల్లో క్రీడాస్ఫూర్తి ఉంటే వ్యక్తిగత క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యంతో పాటు సమాజంలో మంచి గుర్తింపు తేవడంలో క్రీడలు తోడ్పడతాయని తెలిపారు. మొదటి మ్యాచ్‌లో రాయల్11పై పవర్ హిట్టర్స్ గెలుపొందారు. రెండో మ్యాచ్‌లో రాయల్ రేంజర్స్ పై సూపర్ స్ట్రైకర్స్ గెలుపొందారు,మూడో మ్యాచ్లో రన్ మేకర్స్ పై పవర్ హిట్టర్స్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కెపిఎల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మాజీ సర్పంచ్‌సౌజన్య రఘుగుప్త గోపాల్ కృష్ణయ్య నరసింహచారి నర్సింలు కొల్లూరు గ్రామ యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్సై

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



**పెబ్బేరు జనవరి 11 ప్రభాతవార్త:** తెల్లదొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన తెలుగు ప్రజలు గర్వించదగిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218 వ జయంతిని పెబ్బేరు మండల వడ్డెర సంఘం జిల్లా నాయకులు, వడ్డె ఈశ్వర్ ఆధ్వర్యంలో పూలదండలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించడం మా వడ్డెర కులస్తులకు గర్వించదగ్గ విషయం అని నంద్యాల పరివాహక ప్రాంతానికి చెందిన రేనాటి ఉద్యమ వీరుడు, స్వాతంత్ర సమర యోధుడు. ఆరోజుల్లో బ్రిటిష్ వారు పంటలు పండుకున్న పన్నులు కట్టాలని, బ్రిటీష్ వారి అరాచకాలకుప్రజలను ఇబ్బందులకుగురిచేస్తుంటే సైరా నరసింహ్మా రెడ్డి సైన్యాధికారిగా ప్రకటించబడడం, వడ్డే ఓబన్న బ్రిటీష్ వారిపై మెరుపుదాడులు చేసేవాడని, దాడులు చేసిన అనంతరం నల్లమల్ల అడవిలోకి వెళ్లి కోతదాడులకివ్యూహరచన చేసేవాడు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్, జిల్లా యువత అధ్యక్షులు అంజి ,టౌన్ అధ్యక్షులు నరేష్, జిల్లాఉపాధ్యక్షులు బలరాం,వడ్డెర సంఘం నాయకులు యాదగిరి, రామకృష్ణ, రాజు, ఎల్లస్వామి లక్ష్మినారాయణ,పిబాలకృష్ణ,విజయ్,నాగన్న,తిరుపతయ్య ,రాము ,జనార్ధన్,రఘు,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



**కొత్తకోట జనవరి 11 ప్రభాతవార్త:** వడ్డెర జాతికి ఆరాధ్యుడు, విరాశైలి ఒడ్డె ఓబన్న 218 వ జయంతి వేడుకలు కొత్తకోటలో వడ్డెర నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అయన సేవలను కొనియాడారు. అనంతరం అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగుప్రశాంత్,సీడీసీ చైర్మన్ గొల్ల బాబు, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ లు వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ వినోద్ కుమార్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయోజ్, కౌన్సిలర్ భరత్ భూషణ్, మిషేక్, వడ్డే వెంకటేష్, వడ్డే రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చాణక్య స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం

**మద్దూర్, జనవరి11 ప్రభాతవార్త:** మద్దూరు పట్టణ కేంద్రంలోని చాణక్య స్కూల్లో శనివారంవిద్యారిన్థీ, విద్యార్థులు స్వయం పరిపాలనదినోత్స వంఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థినులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యాశాఖ మంత్రిగా సంజన కలెక్టర్‌గా శ్రావ్య, డిప్యూటీ కలెక్టర్‌గా వైష్ణవి, డీఈవోగావేదశ్రీ, ఎంఈఓగా సిద్దిక, ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మి పాఠశాల సిబ్బంది ఇర్ఫాన్, సురేష్ పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చిన్నంబావి, జనవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేద అనారోగ్య బాధితులకు సహాయార్థం ఏర్పాటు సిఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగం అని సామాన్యుల పాలిట అభయాస్త్రమంటూ వనపర్తి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అగ్గన్నగారి శ్రీలత ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం మండలపరిధిలోని కొప్పునూరు గ్రామంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం సహాయనిధి నుంచి గ్రామానికి చెందిన అగ్గన్నగారి చంద్రశేఖర్‌రెడ్డికి రూ.33 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిపల్లి ఇంద్రసేనరెడ్డి, రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, జంగారాముడు, జాలా రమేష్, కాంగ్రెస్‌పార్టీకార్యకర్తలు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రీన్, ఆరెంజ్ బెల్ట్‌ల ప్రదానం

**మక్తల్ టౌన్ జనవరి11 ప్రభాతవార్త:** మక్తల్ మండలం చిట్యాల గ్రామములో జరిగినటువంటి కరాటే బెల్ట్ గ్రేటింగ్ టెస్ట్ కార్యక్రమానికి అనుగొండ, ముస్లాపల్లి, పసుపుల, మందిపల్లి, చిట్యాల విద్యార్థులు పాల్గొని ఎల్లో,గ్రీన్, ఆరెంజ్, బ్రౌన్, బ్లాక్ బెల్ట్‌లు సాధించుకున్నారు. ఈ బెల్ట్ టెస్ట్‌కి దాదాపుగా వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కరాటే ఈవెంట్స్‌కి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తోపాటు వివిధ నాయకులు కరాటే గ్రాండ్ మాస్టర్ డ్రాగన్ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ స్టైల్ చీఫ్ షిహాన్ సలాంబిన్ ఉమర్, వైస్ ప్రెసిడెంట్ కే అంజన్ ప్రసాద్ చీఫ్ ఎగ్జామినర్ సి అంబ్రేష్ టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, కరాటే మాస్టర్లు చిట్యాల మాస్టర్ మొహమ్మద్ చాంద్ పాషా, ధనుష్ నిహాల్ బట్టిమాయరమేష్‌తోపాటువిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కురుమూర్తి దేవస్థానంకు కనిమెట్ట భక్తులు

**కొత్తకోట జనవరి 11 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలోని భక్తులు శనివారం కురుమూర్తి దేవస్థానం ప్రదక్షిణకు గ్రామం నుండి మోటార్ సైకిల్ పై దాదాపుగా 40 మంది భక్త బృందం బయలుదేరారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని పంట పొలాలు పచ్చగా నిండుగా పండాలని గ్రామంలో శాంతి సమాధానాలతో నిండుకోవాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర్ రెడ్డి, యాదగిరి నాగేశ్వర్ రెడ్డి, బాలరాజు ,ప్రభాకర్ శెట్టి, పరశురాములు, శ్రీనివాస్ రెడ్డి, మన్నెంకొండ, సురేష్ వెంకటన్న, అయ్యప్పరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అంజన్న, బందన్న, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా ఆవుల నారాయణ

**వీపనగండ్ల జనవరి 11 ప్రభాతవార్త:** మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా ఆవుల నారాయణను బిజెపి రాష్ట్ర కమిటీ నియమించినట్లు ఆ పార్టీ నూతన అధ్యక్షుడు అయినా ఆవుల నారాయణ తెలిపారు. ఆయన ఎంపికఅయినా సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అండదండగా ఉంటూ వారి సమస్యల సాధన కోసం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము ప్రజలకు అందిస్తున్నఅనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర జిల్లా పార్టీ తమపై ఉంచిననమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయననియమకానికి సహకరించిన నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి అయిన సుధాకర్ రావుకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

## బస్టాండ్‌లో పారిశుద్ధ్య పనులు

**మద్దూర్, జనవరి11 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర మురికి కాలువలో నుంచి తీసివేసిన చెత్తాచెదారంను మద్దూరు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తీసి వేశారు. పట్టణ కేంద్రంలో ఎక్కడ చెత్త లేకుండా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుతున్నామని వారు తెలిపారు.

## నేడు కూచూరులో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**నవాబుపేట, జనవరి11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కూచూరు గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని, పురస్కరించుకుని కూచూరు ఆర్మీసైనికుల ఆధ్వర్యంలో గ్రా మమాజీ సైనికుడు, దివంగత పొగాకు సుభాష్ బాబు స్మారకార్థం నేడు ఆదివారం కూచూరు గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టౌర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్లు పొగాకు గణేష్ బాబు, గోవర్ధన్ గౌడ్, అమీరుద్దీన్, రాఘవేందర్, శివ, విజయ్, నరేష్, శివలుఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్లో ప్రథమ విజేతకు రూ. 10 రూపాయలు ద్వితీయ విజేతకు రూ.5 వేలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం వద్ద శనివారం విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. కీ॥శే॥ కల్వ మల్లయ్య వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులైన కల్వనరేష్ కుటుంబ సభ్యులు విద్యార్థులకు పుస్తకాలతో పాటు పెన్నులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్

**పెబ్బేరు జనవరి 11 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయడమేమనగా కెఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలు ప్రత్యేకతను అభిమానాన్ని పొందుతున్న విషయం తెలిసిందే 12/01/2025 రోజున స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని (జాతీయ యువజన దినోత్స వం) కెఎల్ఆర్ స్పోర్ట్స్ క్రీడాకారులు 5 జట్లుగా విడిపోయి ఫుట్బాల్ టోర్నమెంట్‌నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా సాయంకాలం పెబ్బేరు గద్వాల జట్ల మధ్య స్నేహపూర్వకమైన టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది, పెబ్బేరు పట్టణ ప్రజలకు క్రీడా అభిమానులు, యువకులు పాల్గొని టోర్న మెంట్‌ను వీక్షించగలరని కెఎల్ఆర్ స్పోర్ట్స్ చైర్మన్ తెలియచేశారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**ధన్వాడ, జనవరి 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కొరకు మూడు పథకాలు ప్రారంభించడం జరిగినది. దానికి కృతజ్ఞతగా బుధవారం చేనేత కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు చిట్టెంపర్ణికా రెడ్డి, మాజీనారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ కంచె రఘువీర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బోర్ల శివాజీ, సీనియర్ నాయకులు ఒగ్గు వెంకటరాములు, కంచనరేందర్ పెడిమతి గోపికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మయ్య గౌడ్, చిట్టెం రాఘవేంద్ర గౌడ్. నీరేటి రామచంద్రయ్య సి.సుధాకర్ రెడ్డి మాజీ కోఆప్షన్ నెంబర్ రెహమాన్, ఖాన్ నరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కే.జయప్రకాష్,కంచె నరసింహ, దోమ కృష్ణయ్య, కెంచెనరసింహ, భోగంరామ్మోహన్, చేనేత కార్మికులు కే. శ్రీనివాసులు, కె.కృష్ణయ్య,భోగం నరసింహ, కె.నారాయణ, ఇ. రంగయ్య, పి.రాజు, పిరాఘవేందర్ పాల్గొన్నారు.

## ఓబన్న పోరాటం వీరోచితం : ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి


ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా వడ్డే ఓబన్న అని అన్నారు.ఆనాటి వీరుడువడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారంగా నిర్వహించడం సంతోషమైన విషయమన్నారు. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను, స్ఫూర్తిని భావి తరాలకు చాటి చెప్పాలని అన్నారు. వడ్డెరలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తుషాల్ గాంధీకి ఘన సన్మానం



**ఉప్పునుంతల, జనవరి 11 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ మనుమడు తుషాల్ గాంధీ అచ్చంపేట ప్రాంతానికి రావడంతో శనివారం రహీం లోకల్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకుతూ, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంతి డిఈఓ విజయకుమార్ నిర్వహిస్తున్న పాదయాత్రకు తుషాల్ గాంధీ రావడం హర్షించదగ్గ విషయమని, విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆయన నిర్వహించిన పాదయాత్రకు మహాత్మా గాంధీ మనుమడు రావడం మన ప్రాంతానికి ఎంతో మేలు చేసిన వారవుతారని, అహింస విడనాడి శాంతి,ధర్మాన్నిపాటించాలని మేధావులు, మహానుభావులు ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని తుషాల్‌గాంధీ అన్నారు. రహీంలోకల్‌ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ,మహాత్మాగాంధీ మనుమడు తుషాల్‌గాంధీనీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ, గౌరవ అధ్యక్షులు అంశాలు, గౌరవ సలహాదారులు ఖాజా మీయా, చందు, హరి సింగ్, రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి డీసీఎం దగ్ధం


ఉప్పునుంతల మార్గంలో పశువుల గడ్డితో దగ్ధమైన డీసీఎం

**ఉప్పునుంతల, జనవరి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల సదగోడు మార్గంలో పశువుల గడ్డితో వెళ్తున్న డీసీఎంకు ఎల్టి లైన్ విద్యుత్తు తీగలు తగలడంతో గడ్డితోపాటు డీసీఎం దగ్ధమైంది.శనివారం సదగోడు గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద అచ్చంపేట మండలం పుల్జాల గ్రామానికి చెందిన బసవయ్య అని రైతు పశువుల గడ్డిని కొనుగోలు చేశాడు. తాడూరు గ్రామం చెందిన కాకునూరి అంజనేయులుచారి కు చెందిన డీసీఎం టి ఎస్ 31 టి 6427 ను కిరాయికి తీసుకొని సదగోడులో కొనుగోలు చేసిన పశువుల గడ్డిని డీసీఎంద్వారా గ్రామానికి తీసుకెళ్తుండగా శనివారం మధ్యాహ్నం దురదృష్టవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై గడ్డితోపాటు డీసీఎం దగ్ధమైంది.ఆసమీపంలో ఉన్న రైతులు మంటలు ఆర్పేందుకు ఎంత ప్రయత్నం చేసినా వీలు కాలేదు. వెంటనే అచ్చంపేట ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పి వేశారు. దీంతో పశువుల గడ్డితో పాటు డీసీఎం దగ్ధం కావడంతో దాదాపు రూ. 6లక్షలవరకు నష్టంవాటిల్లిందని ఫైర్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన పంచనామాలో పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం సాయం చేసి రైతుతోపాటు డీసీఎం యజమానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు కోరారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి టౌన్ జనవరి11 ప్రభాతవార్త:** వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గోనూరు యాదగిరి స్మారకార్థం ఏర్పాటుచేసిన వనపర్తి క్రికెట్ లీగ్ సీజన్ 3ని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోనూరు యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని స్నేహభావంతో క్రీడలను ఆస్వాదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

### -మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు ఇజమూరి భాస్కర్


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్, గోపాల్‌రావు,ప్రధాన కార్యదర్శి పాలది రామేశ్వరయ్యలు పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి డివిజన్ పరిధి లోని మాదిగ ఉద్యోగులుమేధావులు హైద్రాబాద్‌లో చేపడుతున్న ఎస్సీ వర్గీకరణ అమలుకు జరుగుతున్న మేధావుల సదస్సుకు భారీగా తరలి వెళ్ళారు. మాదిగ ఉద్యోగులకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ, వీరస్వామిమాదిగ, సీనియర్‌పాత్రికేయులు దుబ్బ నాగేష్‌లు సంఘీభావంగా ప్రకటించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు నివాళుల ర్పించి మేధావుల సదస్సుకు బయలు దేరారు. మాన్యులు మంద కృష్ణ మాదిగ మూడు దశ సుదీర్ఘ పోరాటం వల్లే సుప్రీంకోర్టులో వర్గీకరణ తీర్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. మాలలు వర్గీకరణను వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టు తీర్పును అపహాస్యం చేస్తూన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడితే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత్ రాజ్యా ంగాన్ని ఆపహాస్యం చేయడమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ ఉద్యోగులఫెడరేషన్ ఎంతటి ఉద్యామానికైన సిద్ధమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు నారాయణ,రామస్వామి, యాదగిరి, కొప్పు వెంకటయ్య, జగన్, పర్శారాములు, జంగయ్య, కృష్ణయ్య, అంజి పాల్గొన్నారు.

## పాలమూరు, డిండి ఎత్తిపోతల జల చౌర్యం ఆపాలి


విలేకరులతో మాట్లాడుతున్న ఇక్బాల్ పాషా

**గద్వాల జనవరి 11 ప్రభాతవార్త:** నేడు హైదరాబాద్‌లో జరిగే రౌండ్ టేబుల్‌సమావేశం "విజయవంతం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పాలమూరుకు హక్కుగా దక్కాల్సిన కృష్ణా జలాలను డిండి ప్రాజెక్ట్ కు దారిమళ్లించే ప్రయత్నాలు విడనాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి కృష్ణా నదులను అనుసంధానం చేయాలనే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటా సాధించాలని, జూరాల కుడి కాలువను ఆధునీకరించాలని, చివరి ఆయకట్టు వరకు తుంగభద్ర జలాలు అందించే చర్యలు గైకొనాలని, సుంకేసుల స్థాయిలో ఆర్‌డీఎస్ ఆధునీకరించాలని వక్తలు డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. నేడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత రౌండ్ టేబుల్ సమావేశనికి హాజరై, కృష్ణా జలాల చౌర్యం పై గొంతెత్తి, నినదించాలన్నారు. మనకు జరుగుతున్న అన్యాయం ఎదుర్కోవడానికి సమాయత్తం కావడం కోసం కదలి రావాలన్నారు. ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి, యువజన, రైతుకూలీ, మేధావులకు పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో తెలంగాణా రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. గోపాల్, తెలంగాణా ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి స్వామి, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎండీ. రహమతుల్లా పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన దృశ్యం

**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మీపల్లిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రాంగణాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినిలు తెలుగుదనం ఉట్టిపడేలా, సంప్రదాయాలను గౌరవిస్తూ, అందమైన ముగ్గులు వేసి వాటిని రంగులతో అలంకరించారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా భోగి మంటలు, గొబ్బెమ్మలు,హరిదాసు చిత్రాలు వంటి అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. అందమైన, ఆకర్షణీయంగా, సందేశాత్మకమైన ముగ్గులు వేసి విద్యార్థునులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. వివిధ రకాల ఆకృతులతో అందమైన ముగ్గులు వేయడంలో విద్యార్థినులు ఒకరికొకరు పోటీ పడ్డారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వాకిటి అరుణ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎస్.కల్పన, ఉన్నత పాఠ శాలకు చెందిన మహిళా ఉపాధ్యా యులు సుజాత, ఆస్రఖాద్రిలు వ్యవ హరించారు. అట్టహాసంగా బహు మతుల ప్రదానోత్సవం పాఠశాల స్థాయిలో నిలిచిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మహబూబ్ నగర్‌కు చెందిన మోనిక డిజిటల్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన దొబ్బలి చిన్నారి,మాదమోని సింధులు ప్రథమ స్థానం, అశ్విని కుమారి, వైశాంతిలు ద్వితీయ బహుమతి, బల్లు చందన, లక్ష్మిలకు తృతీయ బహుమతిలభించగా నవ్య శ్రీ, హిందువులకు ప్రోత్సాహక బహు మతులు లభించాయి. మోనికా డిజిటల్ అధినేత లయన్ కె.ప్రతాప్ రెడ్డి సహకారంతో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, ఉన్నత ,ప్రాథమిక పాఠశాలల హెచ్‌యంలు కెకె శ్రీనివాస్, ఎస్.కల్పనలు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్ రెడ్డి, మురళీధర్, శంకర్, కమల్ రాజ్, మదన్ మోహన్, సుజాత, అహ్మద్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు భారత స్త్రీల హస్తకళకు ప్రతిబింబాలు : వనపర్తి జిల్లా ఎస్పీ


మొదటి బహుమతి గెలుచుకున్న ముగ్గును పరిశీలిస్తున్న ఎస్పి కుటుంబ సభ్యులు, ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

**వనపర్తి క్రైమ్ జనవరి11 ప్రభాతవార్త:** ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జనమైత్రి క్రీడలలో భాగంగా జిల్లాలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీని ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్ర అని ఆయన వివరించారు. ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని ఎస్పీ వివరించారు. అనాదిగా వస్తున్న ఈ కళలను ప్రోత్సహిస్తూ కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఎస్పీ సతీమణి అపర్ణ కుటుంబ సభ్యులతో పాటు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలవారు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు ఎస్పీ రావుల గిరిధర్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సతీమణి, అపర్ణ, డిసిఆర్బి డిఎస్పి,ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్,అప్పలనాయుడు, మహిళ ఎస్సైలు, మహిళ, కానిస్టేబుల్, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఎర్రవల్లి సరస్వతి పాఠశాలలో ఉపాధ్యాయులు వేసిన సంక్రాంతి ముత్యాల ముగ్గులు

**ఇటిక్యాల, జనవరి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఉపాధ్యాయులు ముందస్తుగా సంబరాలు జరుపుకొని పలు రకాల ముత్యాల ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీ ఉపాధ్యాయులకు నిర్వహించారు. ఇందులో ఎక్కడ పర్యావరణానికి సంబంధించిన నీరు వృథా చేయకూడదని సమయాన్ని వృథా చేయకూడదని అందరం కలిసికట్టుగా ఉండాలని పర్యావరణాన్ని చూడ చక్కగా కాపాడుకొని చక్కని ముత్యాల ముగ్గు లు చాలా మురుపంగా వేశారని పర్యావరణంలో కాలుష్యం నివారించడం కోసం పరిరక్షణ పెంపొందించే విధంగా వేసిన ముత్యాల ముగ్గులు వేసినటువంటి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులికరెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని సంధ్య శ్రీనివాస రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి ప్రతీక ముగ్గు

### సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్


విజేతలను సన్మానిస్తున్న సాహితీ కళావేదిక సభ్యులు

**పెబ్బేరు జనవరి11 ప్రభాతవార్త:** అనాదిగా వస్తున్న భారతీయ సంస్కృతికి ప్రతీకలు ముగ్గులు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. శనివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముత్యాల ముగ్గుల పోటీని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు నలభై మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ వేల సంవత్సరాల కిందటి నుండే ముగ్గులు వేసే సంప్రదాయం మన దేశంలో ఉందని ఆయన అన్నారు. ఇప్పటికీ పల్లెటూళ్ళలో తమఇళ్లను పేడతో అలికి రంగవల్లులతో అలంకరించుకునే ఆనవాయితీని మనం చూడవచ్చని ఆయన తెలిపారు. పల్లెల్లోని మహిళలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఇక్కడ జిల్లా స్థాయి ముగ్గుల పోటీని ఏర్పాటు చేసినట్లు శంకర్ గౌడ్ వివరించారు. ఈ ముగ్గుల పోటిలో చిన్న వయసు గల ఆడపిల్లలు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు.ఈపోటీలలో విజేతలుగా నిలిచిన శివమ్మ(ప్రథమ), సునీత (ద్వితీయ), ఉషారాణి (తృతీయ)లకు వరుసగా ఐదు వేలు,మూడువేలు,రెండువేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు.ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు జనజ్వాల,బైరోజు చంద్రశేఖర్, జయంత్‌రెడ్డి, రాజకీయ నాయకులు రాజేంద్ర ప్రసాద్, కురుమయ్య,బీరం రాజశేఖర్‌రెడ్డి, వెంకటయ్య, రాముడు, పర్వతాలు, రాజగౌడ్, రవీందర్ గౌడ్, రవి కుమార్, శ్రీ లక్ష్మి, కవిత, జ్యోతి, శ్రావణి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం

**ఉప్పునుంతల, జనవరి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయంలో ఎఫ్ఎంసి కంపెనీ, రామకృష్ణ ట్రేడర్స్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా ఎఫ్ఎంసి కంపెనీ మార్కెటింగ్ డెవలపర్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగులో ఎరువులతో పాటుగుళికలు వేసిపంటలు సాగు చేసుకుంటు న్నారని. ఎఫ్ఎంసీ కంపెనీ నుంచి గతంలో నాలుగు కేజీల గుళికలు ప్యాకెట్టు సరఫరా చేసేవారని, ప్రస్తుతం నాలుగు కేజీలకు బదులు 6 కేజీల ప్యాకెట్ సరఫరా అవుతున్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మార్కెటింగ్ డెవలపర్ ఆఫీసర్ వెంకటేష్ ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట పాల శీతలీకరణ చైర్మన్ నరసయ్య యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు శేఖర్‌గౌడ్, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, స్థానిక ఎఫ్ఎంసీ డిస్ట్రిబ్యూటర్ నామని తిరుపతయ్య, రామకృష్ణ ట్రేడర్ యజమాని నామని రామకృష్ణ, మహిళా రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** మాడ్గుల్ మండలం దిలావర్‌ఖాన్ పల్లి గ్రామానికి చెందిన బావాజీ వెంకటయ్య, బావాజీ భీమయ్య మహేశ్వరం వెళ్లి వస్తుండగా మార్గ మధ్యలో బులెరో వాహనం ఢీకొని ప్రమాదవశాత్తూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించి వారి అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఇరు కుటుంబాలను పార్టీ తరుపున ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాశ రావు, మాజీ మార్కెట్ చైర్మెన్ బాలయ్య, మాజీ ఎంపీపీ గోవర్ధన్, బావండ్ల మధు, మనోహర్ రెడ్డి, బన్ని శ్రీధర్, భగత్ సింగ్, నూనె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** క్లాస్‌మేట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో డివిజన్ అధ్యక్షుడురాజేందర్ ఆధ్వర్యంలో క్లాస్మేట్ క్లబ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాస్మేట్ క్లబ్ 2025లో చేసేటువంటి, కార్యక్రమాలు దినోత్సవాలు, పుట్టినరోజులు వంటి విషయాలతో ఈ సంవత్సరం క్యాలెండర్ రూపకల్పన చేశారని క్లబ్ డివిజన్ అధ్యక్షులు రాజేందర్ పేర్కొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి జూలూరి సాయిబాబు, మాజీ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, జిల్లా కార్యదర్శిలు లక్ష్మీనరసింహారావు,శోభన్ బాబు, డివిజన్ కార్యదర్శి కృష్ణయ్య, కుమారస్వామి,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం: మాజీ ఎమ్మెల్యే



**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటమిలో సహజమని, ఓడిపోయినంత మాత్రాన, కుంగిపోకుండా మరింత తర్ఫీదు పొంది క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని ఈదమ్మబండ తండాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంటునుశనివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు దశరథనాయక్, విజితారెడ్డి, పత్యానాయక్, నాయకులు ఐజాక్, వెంకటయ్యగౌడ్,తిరుమల్‌రావు, నిరం జన్, రాజునాయక్ తోపాటు ఆర్గనైజర్స్ క్రీడాకారులు ఉన్నారు.

## బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా శ్రీనివాసాచారి నియామకం

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన అందోజు శ్రీనివాసాచారి బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియామకమయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ ఇంతకుముందు గ్రామబూత్ కమిటీ అధ్యక్షునిగామండల ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు నిర్వహించానని,నాపై నమ్మకం ఉంచి జాతీ య బీసీ కమిషన్ మాజీసభ్యులు తల్లోజు ఆచారి సూచన మేరకు ఎన్నికల అధికారి ఉండేలాలక్ష్మీనారాయణ, జిల్లా అధ్య క్షులు ఎల్లేని సుధాకర్‌రావుపార్టీ బాధ్యతలు అప్ప చెప్పినం దుకై వారికిప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీఅభివృద్ధి కోసంఅన్ని విధాల కృషి చేస్తానని అన్నారు.

## మాడెల్లయ్య స్వామి ఆలయానికి విరాళం

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో రజకుల ఆరాధ్య దేవమైన మాడెల్లయ్య స్వామి నూతల ఆలయ నిర్మాణానికి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రూ.2లక్షలరూపాయల విరాళాన్ని శనివారం ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని త్వరగా నాణ్యతగా నిర్మాణం చేపటి భక్తులకు అందుబాటులోకి తీసుకురావలసిందిగా ఆలయ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిరుపతిరెడ్డి పుల్లయ్య,హమీద్, భరత్ గౌడు రజక సంఘం అధ్యక్షులు రేవల్లి రవితో పాటు తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**చిన్న చింతకుంట, జనవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడని స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన బ్యాగరి భాస్కర్( 25) కు తల్లిదండ్రులు మరణించడంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. ఒంటరితనాన్ని భరించలేక ఈనెల 1వ తేదీన సుమారు 7 గంటల ప్రాంతంలో ఇంటిలోని గుర్తుతెలియని పురుగుల మందు తాగి పడిపోవడంతో నానమ్మ బ్యాగరీ కాంతమ్మ చుట్టుపక్కల వారి సహాయంతో హాస్పిటల్ కు తరలించారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. ఈ మృతిపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కున్సీ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**కృష్ణ, జనవరి 11 ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్ 14 బాలికల ఖోఖో విభాగంలో కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని తనుజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సౌమ్య తెలిపారు. ఈ నెల పది నుంచి మహారాష్ట్రలోని కొల్లాపూర్‌లో జరిగే జాతీయస్థాయి అండర్ 14 తెలంగాణ ఖోఖో జట్టు కు తనుజ ప్రాతినిధ్యం వహిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఖోఖో ఆటలో అసామాన్య ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైన తనుజను పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి సంతోషి, ఎపిపిసి చైర్మన్ దీప, పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహులు, నరేందర్, రమేష్, ఖాసీం అలీ,ఉష, సౌమ్య,నర్సింహులు, భారతి,నాగేష్ కున్సీ, ఆలంపల్లి గ్రామ పెద్దలు అభినందించారు. ఆలంపల్లి గ్రామానికి చెందిన పోతుల అంజప్ప, అనితల కూతురైన తనుజ ప్రస్తుతం కున్సి ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్నది. తనుజ జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి మన దేశం తరపున ఆడే జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఈ సందర్భంగా కున్సీ మరియు ఆలంపల్లి గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం అభిలాషించారు.

## క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్


మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు అన్నారు.ఉమ్మడి మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ పోటీలను శనివారం సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గెలుపు ఓటమిలో సహజమని, యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్‌ముస్తఫా,డిసిసి ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, బాలరాజు, నాయకులు రాములుయాదవ్, జంగయ్య, సిరాజ్, నిర్వాహకులు ప్రశాంత్, తిరుపతి, మల్లేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఇంటి ఎదుట నిలిపిన ట్రాక్టర్లలో బ్యాటరీలు చోరీ

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామంలో రైతులు తమ తమ ఇంటి ముందు నిలుపుకున్న 2ట్రాక్టర్లలోని బ్యాటరీలు శుక్రవారం రాత్రి చోరీకి గురయ్యాయని బాధితులు కుడుముల సుమంత్ రెడ్డి, తాండ్ర శేఖరులు తెలిపారు. శనివారం ఉదయం తమ ట్రాక్టర్ల దగ్గరికి పోయి చూసేసరికి సెల్ఫు బ్యాటరీలు లేకపోవడంతో చుట్టుపక్కల వెతికామని అవి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినామని బాధితులు తెలిపారు.

## ఆకట్టుకున్న రంగవల్లులు

**మక్తల్, జనవరి11 ప్రభాతవార్త:**మకర సంక్రాంతి సందర్భంగా శనివారం మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి మందిర ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన మహిళలు,యువతులు పెద్దఎత్తున పాల్గొని తమ నైపుణ్యంతో వేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబరిచి చక్కని ముగ్గులు వేసిన మహిళలకు ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి చేతుల మీదుగా బహుమతులు అందజేసి శాలువాలతోఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జి.రాధా లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి,కాంగ్రెస్‌పట్టణఅధ్యక్షులురవికుమార్ పాల్గొన్నారు.

## పేట డిపో నుండి మైలాపూర్ జాతరకు ప్రత్యేక బస్సులు

**నారాయణపేట టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :** నారాయణపేట డిపో నుండి మైలాపురం జాతరకు ప్రయాణికుల సౌకర్యం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల తేదీ 13.01.25 నుండి 14.01.25 వరకు మైలాపూర్ జాతరకు రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు నడపడం జరుగుతుందన్నారు. కావున ఈ ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

## లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

**వనపర్తి టౌన్ జనవరి 11 ప్రభాతవార్త:** "జై జవాన్, జై కిసాన్" అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దేశం కోసం చూపించిన త్యాగం, కృషి నిరుపమానమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీలాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి, వడ్డే ఓబన్న 209వ జయంతీలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులువారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ నక్క రాములు చంద్రకళ ఎల్‌ఐసి కృష్ణ లక్ష్మి రవి యాదవ్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమోళి, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య ,యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్,తిరుపతయ్య,నరేష్,మాజీ కౌన్సిలర్ చుక్క రాజు,ఆర్ బిరవి సాగర్,సంగాకర ఖాజా,బాబా ఇర్ఫాన్,అస్లాం,సమీర్,జాంగిర్ ,వసీం , ఈశ్వర్,సురేష్,కిరణ్,నందిమల్ల,కిషోర్,కిరణ్,మోహన్ రాజ్,ప్రమోద్,శివ,రియాజ్,జునేత్ ,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జయంతిని విజయవంతం చేయండి

**చిన్నంబావి, జనవరి11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వివేకానందుని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని గ్రామ వివేకానంద యూత్ అధ్యక్షుడు భోగరాజు వెంకటేష్,ప్రధానకార్యదర్శి రజినీ బాబు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ శ్రీనివాస్‌లు కోరారు. ఆదివారం నిర్వహించే జయంతి వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా మండల ఎస్సై జగన్మోహన్ ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. మండల పరిధిలోని వివిధ ప్రజా సంఘాలు,విద్యార్థులు, పెద్దదగడ గ్రామయువత పాల్గొని ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు.

## క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలి

**నారాయణపేట టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** విద్యార్థులు గ్రామస్థాయి క్రీడలకు పరిమితం కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని జి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఆలుగడ్డ రవి వై వెంకటేష్ కె. లక్ష్మణ్ హరీష్ గౌడ్ శివకుమార్ అన్నారు. శనివారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో జి పి ఎల్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని నిర్వహించే క్రికెట్ పోటీల్లో భాగంగా ఈసారి కూడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి జాజాపూర్ గ్రామంలోని జేపీఎల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకే గత మూడు సంవత్సరాల నుండి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడలు ఆడటం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడుతయన్నారు. ఈ పోటీలు ఆరు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు చివరి రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ 40 వేలు, ద్వితీయ బహుమతి రూ30 వేలరూపాయలు అందజేస్తున్నామన్నారు. అంతకుముందు జిపిఎల్ నిర్వాహకులాచే క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**నారాయణపేట టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్లాస్పూర్ గ్రామశివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్కోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఐదుగురు యాబన్న, వెంకటయ్య,మిగులాన, మహేష్, కృష్ణయ్య వ్యక్తుల వద్ద నుండి రూ.6,700/, 05 ద్విచక్ర వాహనాలు 01 బజాజ్ ఆటో, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన, కోడిపందాలు ఆడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నారాయణపేట టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** అయోధ్య రామాలయంలో బలరాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్స వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నారాయణపేట మండలం లోకాయపల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిస్వామి వారిని దర్శించుకున్నారు. యాదవ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా సరస్వతీ విద్యాపీఠం విభాగ్ స్థాయి క్రీడా పోటీలు

**మక్తల్ టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** శ్రీ సరస్వతి విద్యాపీఠం పాలమూరు విభాగం పోటీలు మక్తల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు రిటైర్డ్ పీఈటీ గోపాలం గారి పర్యవేక్షణలో క్రీడల ప్రారంభం జరిగాయి. రెండు రోజుల పాటు సాగే క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరిహాజరయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అఖండ జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించగా పాఠశాల భవన నిర్మాణ అధ్యక్షులు కొండయ్య గారు విద్యాపీఠం ధ్వజారోహణం చేశారు. క్రీడలలో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొనాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీహరి జ్ఞాపికశాలువతో సత్కరించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి , దేవరింటి నర్సింహారెడ్డి,ఎస్ఐ చారి, మార్కెట్ డైరెక్టర్ పసుల రంజిత్‌రెడ్డి,విద్వత్ సమితి లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షులు రఘుప్రసన్న భట్, మనసాని వెంకటేష్,కావలి వెంకటేష్, తపస్ రవీందర్, నాగార్జున్, పూర్వ విద్యార్థులు శ్రీను, నాగరాజుగౌడ్, నర్సింహ,రాంమాధవ్, రాజుగౌడ్, ఆచార్యులు మాతాజీలు విద్యార్థులు తల్లిదండ్రులు పిఈటిలు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాక

**బిజినేపల్లి, జనవరి11 ప్రభాతవార్త:** రాష్ట్రఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శ్రీ భక్త మార్కండేయ ప్రాజెక్టు,పాలెంలోదాదాపు రెండుకోట్లతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి తోపాటు స్థానిక ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్ రెడ్డి పాల్గొనునున్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**నారాయణపేట టౌన్, జనవరి11 ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని నారాయణ పేట్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి అన్నారు. శనివారం నారాయణ పేట్ లో సివిఆర్ భవన్ లో దామరగిద్ద, ధన్వాడ,మరికల్ మరియు నారాయణపేట మండలాలకు చెందిన నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. అలాగే కష్టపడి పని చేసిన కార్యకర్తలకు రానున్న ఎన్నికల్లో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**మక్తల్, జనవరి 11 ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ప్రజలకు విశేష సేవలు అందించి శేష జీవితం గడుపుతున్న విశ్రాంత ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించడంతో పాటు వారుఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మక్తల్ అధ్యక్షుడు బి.గోపాలం డిమాండ్ చేశారు. మక్తల్ పట్టణంలో శనివారం విశ్రాంతి ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించి,పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సిద్ధి లింగయ్య, తులసప్ప, బి. సంజన్న, కృష్ణయ్య,సుజాత,విద్యావతి, నర్సమ్మ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సయ్యద్ మోలాలి, జనార్ధన్, సురేందర్, నర్సయ్య, తిప్పారెడ్డి, రాములు, కిష్టయ్య గౌడ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అలంపూర్ ఎమ్మెల్యే

**ఇటిక్యాల, జనవరి 11 ప్రభాతవార్త:** అలంపూర్ లోని ఐదోవ శక్తిపీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎమ్మెల్యే విజయుడు శనివారం దర్శించుకున్నారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను, వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, శ్రీ బాల బ్రహ్మేశ్వరస్వామి వారి మహాశివరాత్రి మహోత్సవముల 2025 ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఆలయ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఈవో పురంధర్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ, ధర్మకర్తల మండలి సభ్యులు, అలంపూర్ మండల ఇన్చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి,మున్సిపల్‌చైర్మన్ మనో రమ, జి.వెంకటేశ్వర్లు, సుష్మ, నాగశి రోమణి, జోగుల సరస్వతి, జగన్మోహన్ నాయుడు, జగదీశ్వర్ గౌడ్, గోపాల్,జయరాముడు, ఏ.వెంకటేశ్వర్లు, జి పులేందర్, వెంకటేశ్వర్లు ,హరిబాబు ,మనోహర్, రజినీ, శ్రీను,పవన్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ SALE: 175 Sq.yd. North East Corner Plot in Jadcherla KVMPT - Bangalore Highway: Call - 9948124949.

(Ro.No.37375)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

### శ్రీశ్రీ జమ్ములమ్మ పరశురాముడు దేవస్థానం

# నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**గద్వాల జనవరి 11 ప్రభాతవార్త :** నడిగడ్డ ఇలవేల్పు అయిన జములమ్మ అమ్మవారి దర్శనానికి కర్ణాటక,మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేవాలయంలో అమ్మవారికి బంగారు కిరిటము, ఆభరణాలను, భక్తులు, దాతల సహకారంతో తయారు చేయించడం జరిగిందన్నారు. దేవాలయం సమీపంలో 2కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం ఏర్పాటు చేసి,బీద మధ్యతరగతి ప్రజలకు వివాహ శుభకార్యాలు నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. 80 లక్షలతో కళ్యాణ మండపం, డైనింగ్ హాలును నిర్మాణం చేసి ప్లాన్స్, ఎస్టిమేట్ పూర్తి చేయడం జరుగుతుంది తెలిపారు. దేవాలయ గేటు దగ్గర ఐదు షాపులు నిర్మాణం చేయడం జరిగిందిని వాటి ద్వారా వచ్చిన డబ్బులను దేవాలయం అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. 60 లక్షలతో మరొక 10 షాపులను నిర్మాణం చేసి వాటి ద్వారా వచ్చిన డబ్బులను దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో జములమ్మ దేవాలయంలో మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఒక పుణ్యక్షేత్రం వలె తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.నూతన చైర్మన్ వెంకట్ రాములు మాట్లాడుతూ శ్రీ



జమ్ములమ్మ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జములమ్మ ఆలయ కమిటీ చైర్మెన్ గా అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, జిల్లా మంత్రివర్యులకు ఇన్చార్జి మంత్రి కి దేవాదాయ శాఖ మంత్రి కి, ఎంపీ కి, గద్వాల ఎమ్మెల్యే కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, వినియోగదారుల ఫోరం రాష్ట్ర మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా రైతు సమితి మాజీ ఛైర్మన్ చెన్నయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఆలయం చైర్మన్ సతీష్, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్స్, మురళి, నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, శ్రీను, నాగలత రామకృష్ణ శెట్టి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు, వికలాంగులకు అండగా లయన్స్ క్లబ్

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** వృద్ధులకు, వికలాంగులకు లయన్స్ క్లబ్ కొండంత అండ అని రాంరెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ వి.దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం వెంకటాపూర్ మరియు వెంకటాపూర్ తండాలోని 120 మంది వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు అందజేశారు.లయన్స్ జిల్లా చైర్మన్ బండెల రాంచంద్రారెడ్డి సమకూర్చగా క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి కలిసి వృదులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ చలితీవ్రత పెరగడంతో చలిని తట్టుకోవడానికి ఈ దుప్పట్లను వృద్ధులకు వికలాంగులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. సమాజంలో ప్రతి వ్యక్తి వాతావరణాన్ని తట్టుకోగలిగినప్పుడే, సీజనల్ వ్యాధులు దరి చేరవని ఆయన అన్నారు.సొసైటీలో ప్రతిఒక్కరూ దానగుణం అలవర్చుకోవాలని అన్నారు. దుప్పట్లను సమకూర్చినటువంటి జిల్లాచైర్మన్ బండెల రాంచంద్రారెడ్డి ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా చైర్మన్ బండెల రాంచంద్రారెడ్డి,లయన్ జూలూరి రమేష్, లయన్ పసుల నరసింహారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# వికసిత భారత్‌లో వికసించిన కల్వకుర్తి గలం

**-యంగ్ లీడర్స్ డైలాగ్స్ కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన శివ**

**-కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుచే ఘన సన్మానం**

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** ఢిల్లీలో జరుగుతున్న వికసిత భారత్ యంగ్ ఇండియా యూత్ డైలాగ్స్ కార్యక్రమంలో కల్వకుర్తి గళం వినిపించింది యంగ్ లీడర్స్ డైలాగ్స్ జాతీయ యువజన ఉత్సవాల్లో కల్వకుర్తి పట్టణానికి చెందిన శివ తమ ప్రతిభను చాటారు. గత కొన్ని రోజులుగా శివ ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై కేంద్ర ప్రభుత్వంలోని పలువురు మంత్రులను పెద్దలను కలుస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు శివను అభినందించి ఘనంగా సన్మానించారు. శనివారం శివ మాట్లాడు తెలంగాణ తో పాటు వివిధ ప్రాంతాల్లో రైతులకు అవగాహన సదస్సులను కార్యక్రమాలు చేపడుతున్నందుకు తనకు కేంద్రమంత్రితో సన్మానం లభించిందని పేర్కొన్నారు.కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అభినం దించడం తనపై మరింత బాధ్యతలు పెంచిందని రైతు అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో విస్తృతంగా చేపడతానని శివ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వెళ్లిన శివ దేశ రాజధాని స్థాయిలోయంగ్ఇండియాయూత్ వాయిస్ కార్యక్ర మంలో ప్రతిభ చాటడం పట్ల బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేసి శివను అభినందించారు.



శివను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి

## నేషనల్ హైవేతో కొల్లాపూర్ అభివృద్ధి

■ చిన్నంబావి మీదుగా మరో జాతీయ రహదారికి కృషి

■ నాగర్‌కర్నూల్ బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు

**కొల్లాపూర్ జనవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతం కావడం ఖాయమని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చటడం ఖాయమని నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షులు,కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. శనివారం చిన్నం బావి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడిపాలమూరు జిల్లాలో కొల్లాపూర్ నియోజక వర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే ధ్యేయంగా పనిచే స్తున్నానని, సోమశిల సిద్దేశ్వరం ఐకాన్ బ్రిడ్జి,167కే జాతీయ రహదారినీ నిర్మించడానికి గత ఆరేళ్ల క్రితం హామీ ఇచ్చామని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రస్తుతం జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గం మీదుగా వయా చిన్నంబావి కేంద్రంగా నల్గొండ వరకు మరో జాతీయ రహదారి కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ఈ రహదారి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి అసెంబ్లీ ఎన్నిక ల్లో వెల్టూరు గొందిమల్ల జాతీయరహదారిని ఎజెండాలో చేర్చడం జరిగిందని ఆయన అన్నారు.అది తొందరలోనే ఈ నూతన జాతీయ రహదారిని సైతం పనులు మొదలు పెట్టడానికికృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రనాయకుడు ధారాసింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి అధికార పార్టీ నాయకుల సొంతలాభాల కోసం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పార్టీల చేరిన వారిలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తగరం ఉగ్ర నరసింహ,కొప్పునూరు మాదిగదండోరా గ్రామ అధ్యక్షులు తగరం నాగరాజు,కళాకారుడువడ్డెమాను నరసింహ,కత్తి నారాయణ, నరసింహ, బాలకృష్ణయ్య, వడ్డెమాను నిరంజన్, తగరం మద్దిలేటి, కత్తి రాజ్ కుమార్, తగరం కృష్ణయ్య, వెంకటస్వామి, తోళ్ల నాగేంద్రం, తగరము ఉదయ్ కుమార్, నరేష్, అయ్యవారిపల్లి గ్రామం నుంచి చేరిన వారిలో వెంకటస్వామి, రామకృష్ణ, హోసన్న, శేఖర్‌రెడ్డి,రాజు, వెల్టూరు గ్రామం నుంచి చేరిన వారిలో నాగ మద్దిలేటి, నవీన్, అజిత్, బాబి, తేజ, స్వరూప్ రాజ్,సందీప్,కార్తీక్, శివకుమార్, యువరాజు, బెక్కెం గ్రామం నుంచి చేరినవారిలోకృష్ణారెడ్డి,హరికాంత్, రమేష్ సింగ్, వెంకటస్వామి, కాంతయ్య, శేఖర్,సందు కృష్ణారెడ్డి తదితరులు ముఖ్యులు చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎల్లెని సుధాకర్ రావు, ధారా సింగ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి, గోపి నాయుడు లీది మోర్చా మండల అధ్యక్షుడు జానీ, తగరం మనోజ్, తగరం గోవింద్ తదితరులు బిజెపి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు చెన్నయ్య యాదవ్, తమటం శేఖర్ యాదవ్, సంపత్ కుమార్, జానీ, కురుమయ్య, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వివిధ పార్టీల నుంచి బిజెపిలో చేరిన కార్యకర్తలు

## మండల ఉపాధ్యాయ పోస్టులు మన మండలానికి కేటాయించాలి

**మక్తల్ టౌన్, జనవరి 11 పభాతవార్త:** మఖ్తల్ మండలం నుండి తొలగించి,మద్దూరు మండలానికి షిఫ్ట్ చేయబడ్డ రెండు ఉపాధ్యాయ పోస్టులను వెంటనే మన మండలంలోని ఖాళీలు ఉన్న పాఠశాలకు కేటాయించేవిధంగా తమరు చొరవ తీసుకోవాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ డా. శ్రీ వాకిటి శ్రీహరి, పిఆర్‌టియు నారాయణపేట జిల్లా శాఖ పక్షాన జిల్లా గౌరవాధ్యక్షులు తిరుపతి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి ఎల్లప్ప, జి బాబులు శాసనసభ్యులు వారి నివాసంలో కలిసి సంఘ పక్షాన ప్రాతినిధ్యం చేశారు. ముష్టిపల్లి పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ అలాగే పంచలింగాల పాఠశాలనుండి స్కూల్ అసిస్టెంట్ గణితం పోస్టులను జిల్లా విద్యాధికారి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని మన మఖ్తల్ మండలం యొక్క రెండు ఎస్.ఎ పోస్టులను మద్దూర్ మండలం దోరేపల్లి పాఠశాలకు అకారణంగా షిఫ్ట్ చేయడం జరిగిందని, మన మఖ్తల్ మండలంలో ఇప్పటికే ఉపాధ్యాయుల కొరత చాలాఎక్కువగాఉండడం విద్యార్థులు నష్టపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు, అట్టి పోస్టులను తిరిగి మన మండలానికి ఖాళీలుఉన్న అవసరమైన పాఠశాలకు కేటాయించేలా అధికారులతో మాట్లాడి ఆదేశించాలని కోరారు. తిరిగి మండలానికి అట్టి పోస్టులనుకేటాయించే విధంగా, ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యార్థులకు తగు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు.శాసనసభ్యులు మాట్లాడుతూ తప్పకుండా నేను జిల్లా విద్యాధికారి తో మాట్లాడి అవసరమైనచో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు.ఆ తర్వాత పిఆర్టియు టీయస్ 2025 సంవత్సర సంఘ డైరీని సభ్యులందరి సమక్షంలో గౌరవ శాసన సభ్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, రామ్ కిరణ్, రాష్ట్ర కాఅసోసియేట్ అధ్యక్షులు విదుర్ కుమార్, చంద్రశేఖర్‌లతో పాటు మండల కార్యవర్గ సభ్యులు అశోక్, వరుణ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా ఆర్టీవో బోర్డు మెంబర్‌గా పోషల్ రాజేష్ నియామకం

**నారాయణపేట టౌన్, జనవరి11 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఆర్టీవో ( రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఆఫీస్) బోర్డు మెంబర్ గా నారాయణపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోషల్ రాజేష్ నియామకమయ్యారు. రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్బంగా శనివారం జిల్లా ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీవో మేఘా గాంధీ పోషల్ రాజేష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోషల్ రాజేష్ మాట్లాడుతూనారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెంపర్ణిక రెడ్డి, మరియు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, కుంభం. శివకుమార్‌రెడ్డిల సహకారంతో జిల్లా ఆర్‌టిఓ బోర్డు సభ్యులుగా తనను నియమించినందుకుఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.రోడ్డు,రవాణాశాఖలో ప్రజలకు మెరుగైన సేవలుఅందించేందుకు అవసరమైన సూచనలు సలహాలు అందిస్తూ తనవంతుకృషి చేస్తానని పోషల్ రాజేష్ తెలిపారు.

## మార్కండేయ నిండగా.. రైతన్నకు పండగ

(మొదటి పేజీ తరువాయి)



ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



ట్రయల్ రన్ లో పారుతున్న కృష్ణా జలాలు

పీర్యాతండా, ఫుల్‌సింగ్‌తండా, భీముని తండా, కాత్రావత్ తండా, నల్లగడ్డ తండా,శాయిన్‌పల్లి తండాలకు సాగునీరు అందనున్నది. దశాబ్దాలుగా సాగునీరు లేక జీవకళను కోల్పోయిన చెరువులకుఎంజీఎల్ఐ ద్వారాజలకళను సంతరించుకోనున్నాయి. మత్స్య సంపద పెద్ద మొత్తంలో పెరిగి ఈ ప్రాంత రూపురేఖల్లో మార్పు తేనుంది. మార్కండేయ ఎత్తిపోతల పథకం బిజినపల్లి మండలానికి కల్ప తరువుగా మారనుంది.

## గిరి ప్రదక్షణతో పులకరించిన కురుమతి గిరులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆలయ రాజగోపురం ముందు ఎమ్మెల్యేలు పూజలు నిర్వహించి గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి వందలాది భక్తుల నడుమ గోవిందనామస్మరణతో ప్రధాన మెట్ల మీదుగా శ్రీకురుమూర్తి స్వామి కొండకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కొండ చుట్టూ భక్తులు భజన కీర్తనలు, గోవింద నామస్మరణలతో శ్రీ కురుమూర్తి స్వామి కొండ ప్రతిధ్వనించింది.భక్తి భావంతో గిరి ప్రదక్షణ చేయడంతోఎంతో అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలిపారు. కొండ దిగువన భక్తులు చెక్కభజనలతో భక్తి గీతాలు ఆలపిస్తూ పరవశించిపోయారు. గిరి ప్రదక్షణలో మహిళలు భజన మండలి సభ్యులు సత్సంగాలు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గంబిజెపిఇన్చార్జ్ కొండా ప్రశాంత్‌రెడ్డి, కాంగ్రెస్ యువనేత కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, విహెచ్ పినాయకులు లక్ష్మినారాయణ,అంతనీనరేందర్, రాచాల జనార్ధన్,బుట్టా శ్రీను, శ్రీధర్ బాబు, సురేష్, విఘ్నేష్, బాసాల హనుమంతు, ప్రాణేష్,శివయ్య,కురువరమేష్, శ్రీకృష్ణ, వివిధ ధార్మిక సంస్థల పెద్దలువివిధ గ్రామాలనుంచిపెద్దసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## ఐదుగురిని సివిల్ ఇంజనీరింగ్ చదివిస్తా

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ఈ యొక్క విగ్రహం ఏర్పాటు కోసం రూ.5లక్షల అందించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,డిసిసి కార్యదర్శిటంకర కృష్ణయ్య, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుసామ్యూల్ దాసరి, మైనారిటీ నాయకులు ఫయాజ్ నాయకులు వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే విజయం మీదే

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున సదస్సుకు హాజరు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి. బాలకృష్ణ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జి.రాధాలక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి జి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీలు బి. కొండయ్య, గడ్డంపల్లి హనుమంతు, రవికుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, కర్నిస్వామి, ప్రైవేటు పాఠశాలలప్రతినిధులు రాఘవేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి పల్లిలో క్షేత్ర ప్రదర్శన

**తెలకపల్లి, జనవరి11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో శనివారం రైతులు క్షేత్ర ప్రదర్శన ద్వారా మిర్చి సాగును పరిశీలించారు. రైతు అతినారపు లక్ష్మణ్ పంట పొలంలో రెండు ఎకరాలు సాగుచేసిన నన్ హేమ్స్ కంపెనీ కి చెందిన ఆర్మర్ రకం మిర్చి పంటను రెండుఎకరాలలో సాగు చేపట్టగా మంచి దిగుబడి వస్తుంది, కంపెనీ ప్రతినిధి ముజీబ్ భాష, ఫీల్డ్ అధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన దాదాపు 60 మంది రైతులతోనిర్వహించారు. రైతు సాగుచేసిన మిర్చిలో మొదటిసారిగా ఎకరాకు 8 క్వింటల చొప్పున దిగుబడి వచ్చింది, ఇంకా మూడుసార్లు పంట దిగుబడి రానున్నట్లు రైతు పేర్కొన్నారు, గతంలో వేరే రకాలు మిర్చి పంట సాగు చేశానని,ఈ విధంగా ఎప్పుడుదిగుబడి రాలేదని రైతు అభిప్రాయపడ్డారు, కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్మర్ రకం మిర్చి విత్తనం కొత్తగారూపొందించినట్లుచెప్పారు, ఎకరాకు కనీసం 30 క్వింటాలు చొప్పున పంట దిగుబడి వస్తుందని తెలిపారు,ఈ రకంమిర్చి సాగును చేపట్టి రైతులు అధిక దిగులు సాధించి అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు, మిర్చి దిగుబడులు మంచి షైనింగ్,కారం కలిగి మార్కెట్లో ధర సైతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు, క్షేత్ర ప్రదర్శనలో రైతులు వేముల వెంకటయ్య,శ్రీనివాసులు,ధర్మయ్య,రామకృష్ణ,చింత వెంకటయ్య, నారయ్య తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**గద్వాల జనవరి11 ప్రభాతవార్త:** ఎంపీ డి కె అరుణ పిలుపు మేరకు భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను గద్వాల పట్టణములో వడ్డెర కమిటీ హాల్ నందు కౌన్సిలర్ రజక జయశ్రీ నరసింహ గద్వాల పట్టణ అధ్యక్షురాలు కౌన్సిలర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కమిటీ యువకులు, మహిళ లు,పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**అయిజ జనవరి 11 ప్రభాతవార్త:** అలంపూర్ తాలూకా వడ్డెర సంఘం అధ్యక్షుడు డీలర్ నాగన్న ఆధ్వర్యంలో శనివారం అయిజ పట్టణ కేంద్రంలోని కేబీఎస్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ప్రధాన కూడలిలో మండల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 218వజయంతి వేడుకలు శనివారంఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అఖిల పక్షం, ప్రజా సంఘాల నాయకులతో పాటు నియోజకవర్గంలోని వడ్డెర కులబంధువులు పాల్గొని మాట్లాడారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరుడని భావితరాలకు ఆదర్శప్రాయుడని, ఆయన చరిత్ర రాబోయే తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన పాఠ్యపుస్తకాలలో ఆయన చరిత్రను ప్రచురించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

**నారాయణపేట టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్ లో శనివారం వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ఈ జయంతి వేడుకలకు ఆర్డిఓ రామచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వడ్డెర ఓబన్న చిత్రపటానికిపూలమాల వేసి, పూజలు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, ఎస్. సి. అధికారి ఉమాపతి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్రమంజలి దత్తు, మహిళా అధ్యక్షురాలు ఎర్ర మంజలి సత్యమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్రాములు, సహాయ కార్యదర్శి గంగప్ప, కోశాధికారి కృష్ణ, ఆ సంఘం నాయకులు వెంకట్ రాములు, బాలరాజ్, బసప్ప, బైరంకొండ రాములు, ఆశప్ప, మల్లికార్జున్ పాల్గొన్నారు.